అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



6లో

రేషన్‌కార్డుదారులకు కెవైసీ గడువు
జూన్ 30 వరకు పొడిగింపు

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -60 ఆదివారం 4 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం

# ప్రమాదకరం..!

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం



**న్యూఢిల్లీ మే3(జర్నలిస్ట్ వార్త):** మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు.

మిగతాది 2లో...



# పాక్‌పై భారత్ ఆర్థిక దాడి

## దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలు

వాయు, ఉపరితల మార్గాల్లో మెయిల్స్, పార్సిళ్ల మార్పిడి నిలిపివేత

ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడి

2లో

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా

# ఏం లాభం..?

- ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది
- సిఎం రేవంత్‌పై హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్,** మే3(జర్నలిస్ట్ వార్త): ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని

# ఫ్యూచర్ సిటీలో 'ఈ - సిటీ'

## రాష్ట్రంలో రూ. 300కోట్లపెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సిరా నెట్‌వర్క్

పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తొలగించడానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ద్వితీయశ్రేణి నగరాల్లో పరిశ్రమలు ఏర్పాటు

చేస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటన



హైదరాబాద్ మే3(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ'లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా 'ఎలక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో సయుక్తంగా రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్ (తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్‌తెలంగాణ ప్రతినిధులతో ఆయన శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ తరహ పరిశ్రమలు ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. టైర్ -2, టైర్ -3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు.ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకువచ్చిన సిరా నెట్ వర్క్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మిగతాది 2లో...

## కుల గణన కాదు..

# కులాల సర్వే చేశారు

తూతూ మంత్రంగా కాంగ్రెస్ కార్యక్రమం

రాజ్యాంగబద్ధంగా కుల, జనగణనచేస్తాం

దేశంలో మౌలిక వసతులకు రూ.లక్షల కోట్లు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మే3(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయలేదని, కులాల సర్వే మాత్రమే చేసింద ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆ సర్వే కూడా తూతూమంత్రంగా ముగించిందని, బీసీలకు అన్యాయం చేసేలా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చిందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కులగణనను రాజ్యాంగం ప్రకారం, చట్ట ప్రకారం చేయాలని అన్నారు. తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా దేశంలో మిగతాది 2లో...

# రెండేళ్లలో దేవాదుల పూర్తి

దేవాదుల పంపుహౌస్ స్టేషన్‌ను సందర్శించిన అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హన్మకొండ: మే3(జర్నలిస్ట్ వార్త): దేవాదుల ప్రాజెక్ట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మం డలం, దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌస్ స్టేషన్‌ను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, మిగతాది 2లో...



2లో

# అందగత్తెలు వచ్చేస్తున్నారు!

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మిస్ కెనడా మోరిసన్‌కు సంప్రదాయ స్వాగతం

నేడు, రేపు 120 దేశాల పోటీదార్ల రాక

మిస్‌వరల్డ్ వేదికగా మెడికల్ టూరిజంపై ప్రచారం.. 16న 'ఏఐజీ'లో కార్యక్రమం

2లో.

## చిన్న ఫిర్యాదు వచ్చినా

# ఊరుకునేది లేదు

ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

తప్పు జరిగితే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి

ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని ఇంజనీర్లకు మంత్రి సూచన



2లో.

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్రం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్రం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## ఫ్యూచర్ సిటీలో 'ఈ - సిటీ'

(మొదటి పేజీ తరువాయి)

పభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్ , మల్టీ లేయర్ నెట్‌వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్‌వర్క్ ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో దేవాదుల పూర్తి

### దేవాదుల పంపుహౌస్ స్టేషన్‌ను సందర్శించిన అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



ఎంఎల్ఏలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా మంత్రులు దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేశారు. దేవాదుల పంపుహౌస్ స్టేషన్‌కు చేరుకున్న మంత్రులు టన్నెల్‌ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌస్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మం త్రులు మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్‌ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపులైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ ఈఎన్‌సి అనిల్ కుమార్, సిఇ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం..!

(మొదటి పేజి తరువాయి)

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-



ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

## పాక్‌పై భారత్ ఆర్థిక దాడి

### దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

న్యూఢిల్లీ, మే3(జర్నలిస్ట్ వార్త):
దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై సోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం



ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.
పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక,
2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.
పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷-లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు
కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

## అందగత్తెలు వచ్చేస్తున్నారు!

హైదరాబాద్, మే3(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కెనడా నుంచి శనివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా కా?ౖథరన్ మోరిసన్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు ఘనస్వాగతం పలికారు. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుటన బొట్టుపెట్టి, మెడలో పూలమాల వేసి ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హోటల్‌కు తీసుకువెళ్లారు. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ సీఈవో, చైర్‌సర్సన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ కెర్రి హైదరాబాద్ చేరుకోగా.. ఆది, సోమవారాల్లో 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు రానున్నారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు, సాంకేతికత, నిపుణులైన వైద్యులు, ఉన్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలను అందిస్తూ గుర్తింపు పొందిన తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శకాల మేరకు త్వరలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల వేదికగా ఈ విషయాన్ని చాటిచెప్పేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఈ నెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ -2025 పోటీలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొనడమే కాకుండా 150పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ వేదిక ద్వారా మెడికల్ టూరిజంపై ప్రచారం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా హెల్త్ టూరిస్టులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది.



ఈ మేరకు 16వ తేదీన తెలంగాణ మెడికల్ టూరిజంపై పరిచయ కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగా ఏర్పాట్లు చేస్తోంది. తక్కువ ఖర్చుతో అందిస్తున్న వైద్య సవలు, మెడికల్ టూరిజంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో మెడికల్ టూరిజం ఈవెంట్‌ను నిర్వహించేందుకు కసరత్తు జరుగుతోంది.

**సీఎస్ సమీక్ష**

మిస్‌వరల్డ్ 2025 పోటీదారులు, ప్రతినిధులకు శంషాబాద్ విమానాశ్రయంతోపాటు హోటళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొనే పోటీదారులు, అతిథులు, ప్రతినిధుల కోసం సమగ్ర సమాచార బుక్‌లెట్‌లను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. వారు సందర్శించే ప్రదేశాలను యుద్ధ ప్రాతిపాదికన సుందరీకరించాలని ఆదేశించారు.

**హెరిటేజ్ వాక్ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ**

చార్మినార్: మదీనా, పత్తర్‌గట్టి, గుల్జర్ హౌస్, చార్మినార్, లాడ్ బజార్ గాజుల మార్కెట్ నుంచి చౌమొహల్లా ప్యాలెస్ వరకు మిస్ వరల్డ్ పోటీదారులు ఈనెల 13న హెరిటేజ్ వాక్ నిర్వహంచనున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఏర్పాట్లను పరిశీలించారు. చౌమొహల్లా ప్యాలెసలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత మాట్లాడుతూ మదీనా నుంచి చార్మినార్ వరకు గాజుల షాపులను అందంగా తీర్చిదిద్దాలని వ్యాపారులకు సూచించామని, ఆయా మార్గాల్లో రోడ్లు, వీధి దీపాలు ఆధునికీకరిస్తున్నామని, ఎక్కడా చెత్త కనబడకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు

### ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

### తప్పు జరిగితే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి

### ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని ఇంజనీర్లకు మంత్రి సూచన



హైదరాబాద్ మే3(జర్నలిస్ట్ వార్త): నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కింద పేదలకు మాత్రమే లబ్ధి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు, తప్పులకు తావు ఉండొద్దని ఇంజనీర్లకు సూచించారు. ఆ బాధ్యతను ఇంజనీర్లపైనే పెడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయితే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యాక్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాక్ లో 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు. గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదేనని చెప్పారు. 'తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. ఎవరైనా సరే దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలనేది ప్రభుత్వ సంకల్పం. ఇందులో మరో మాట లేదు. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు" అని పొంగులేటి ఇంజనీర్లకు స్పష్టం చేశారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- -రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- -రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు
- -పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి
- ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి
- -జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి
- -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం/మే3(జర్నలిస్ట్ వార్త):** ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై మంత్రి తుమ్మల సమీక్షించారు.ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు.

3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు.నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటినీ మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.వెలుగు మట్ల అర్బన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్ గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్ %d% బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఆదేశించారఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూలి వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు.ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టైరు పేలి చెట్టుకు ఢీకొన్న బొలెరో వాహనం

- ఇద్దరికీ గాయాలు





**రాయపర్తి/మే3(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై శనివారం బొలెరో వాహనం టైరు పేలి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో బొలెరో వాహనం లో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో హాస్పిటల్ కు తరలించారు.ప్రమాదంలో గాయ పడిన వారు మైలారం గ్రామానికి చెందిన ఐరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు గా గుర్తించారు.

## వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయం పరిసరాలు పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**వరంగల్/మే 3(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ మహానగరంలోని వెయ్యి స్తంభాల ఆలయ పరిసరాలను శనివారం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల వల్ల ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య భారీగా పెరుగుతుందన్నారు. ఆలయ వెలుపల అభివృద్ధి కోసం, పరిసరాల పరిశీలించడం జరిగిందన్నారు. పర్యాటకులకు, భక్తులకు సులభంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు కలిసి పరిశీలించారు. ఆలయానికి వచ్చే ప్రజల కోసం నీరు, పార్కింగ్, మరుగు దొడ్లను, ఆలయం చుట్టూ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో పరిశీలించారు. పూర్వం కుడా నిధుల ద్వారా గుడి ప్రధాన ద్వారం నుంచి వరంగల్–హనుమకొండ ప్రధాన రహదారికి మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని, ఆలయం ప్రధాన ద్వారం ఎదుట కోటి రూపాయలతో సుందరీకరణ చేసినట్లు వివరించారు. చుట్టు పక్కల స్థలాలను సేకరించి పార్కింగ్ కోసం, పర్యాటకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరిసరాల పరిశీలన ఆధారంగా, అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అందులో మౌలిక సదుపాయాల





అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకుల కోసం సులభమైన మార్గాలు, భద్రతా చర్యలు, ఆలయం చుట్టు పక్కల ప్రాంతం అందంగా, ఆకర్షణీయంగా కనిపించేలా చూడటం తదితర అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి




**రాయపర్తి/మే3(జర్నలిస్ట్ వార్త):** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.శనివారం మండలంలోని మహబూబ్ నగర్,గణేష్ కుంట తండా,రాగన్న గూడెం,పెరికేడ్ గ్రామంలో జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని అన్నారు.రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,యూత్ అధ్యక్షుడు బోమ్మెర కళ్యాణ్,ఎండి అఫ్రోజ్,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి,ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి కాజా మీయా, ఎండి నయీమ్, ఎండి ఉస్మాన్, గారే బిక్షపతి, ఎనగందుల మురళి, కంజర్ల ఎల్లయ్య,సరికొండ విశ్వాస్ రెడ్డి, ఎస్కే రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సభల్లో బిసిలకు 50 శాతం వాటా ఇవ్వాలి

### -ప్రధానికి ఆర్.కృష్ణయ్య వినతి



**హైదరాబాద్మే 3(జర్నలిస్ట్ వార్త):** : పార్లమెంట్లో బిసి బిల్లు ప్రవేశ పెట్టి బిసిలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విజయవాడ లో ప్రధాని నరేంద్ర మోడీని కలిసి బిసిల డిమాండ్లపై వినతిపత్రం సమర్పించినట్లు కృష్ణయ్య తెలిపారు. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయింయడం పట్ల ప్రధానికి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బిసిలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచివేశారని విమర్శించారు.ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారని, కాని దేశంలో పీడిత కులాలను ఇంకా అణచి వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి గత ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బిసిల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతానికి పెంచాలని, బిసిల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలన్నారు.

బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బిసిల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను రూపొందించాలని, ఎస్సి, ఎస్టి అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి చట్టం తేవాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని సుప్రీం కోర్టు– హై కోర్టు జడ్జిల నియామకాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు బిసిలకు కటాయించి కేంద్రంలో బిసిలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియింబర్స్మెంట్ సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని, రాష్ట్రాలు అమలు చేసే పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి కుల వృత్తులకు సబ్సిడి రుణాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## వేసవిలో చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

### -డిఎంహెచ్ ఓ సాంబశివరావు




**పర్వతగిరి/మే3(జర్నలిస్ట్ వార్త):** వేసవికాలంలో చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఔటురీచు వ్యాక్సిన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లావైద్య శాఖ అధికారి బోధబోయిన సాంబశివరావు హాజరై ప్రోగ్రామ్ ను సందర్శించారు. ఇట్టి వ్యాక్సిన్ సరిగ్గా జరుగుతుందా లేదా అని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పిల్లలకు ఈ వ్యాక్సిన్ తప్పకుండా ఇప్పించాలి అని తెలియజేశారు. అదేవిధంగా వైద్య సిబ్బంది సేవలు మీరు తప్పకుండా వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజు, నాగరాజు, డాక్టర్ రమ, ఏఎన్ఎం సామ్రాజ్యం, ఆశా వర్కర్స్ వల్లం దాస్ లక్ష్మి, స్వప్న, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ వెంకన్న, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీనివాస్ వరంగల్ జిల్లా ఆరోగ్యశాఖ ప్రోగ్రాం కళాకారులు వల్లందాస్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..



# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం కి పాలాభిషేకం.

**-విదేశీయులను పసిగట్టి తిరిగి వాళ్ళ దేశాలకు పంపించాలి -మండల పార్టీ అధ్యక్షులు బానోతు విజయ్**

**సత్తుపల్లి/మే3(జర్నలిస్ట్ వార్త):**అక్రమంగా ఉంటున్న విదేశీయులను పసిగట్టి తిరిగి వాళ్ళ దేశాలకు పంపించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు బానోతు విజయ్, పాలకొల్లు శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి బీజేపీ పార్టీ కార్యాలయం లో దేశం లో కేంద్ర ప్రభుత్వం జన గణన ,కుల గణన నిర్ణయాన్ని హర్షం తెలియజేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కి శనివారం సత్తుపల్లి బిజెపి పట్టణ మండల పార్టీ అధ్యక్షులు బానోతు విజయ్, పాలకొల్లు శ్రీనివాస్ అధ్యక్షతన పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవీ రమేష్ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన జనగణన చేపట్టడం వల్ల రాబోయే రోజుల్లో దేశంలో అక్రమంగా ఉంటున్న విదేశీయులను పసిగట్టి తిరిగి వాళ్ళ దేశాలకు



పంపించడం జరుగుతుందని తెలిపారు. గత 70 ఏళ్లలో ఏనాడూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చెయ్యలేదు. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మా కాంగ్రెస్ ఒత్తిడితోనే అని మాట్లాడుతుంటే మాకు హాస్య స్పందం గా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి జరిపిన కుల గణన లో ఎన్నో తప్పులు తడకలు ఉన్నాయని, బీసీలలో ముస్లిం సమాజాన్ని కలపటం బీసీ సమాజం వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క క్రైస్తవుడు కూడా లేకపోవటం హాస్యస్పందమని వీటన్నింటినీ ఇప్పుడు కేంద్రం నిర్వహించే కుల జన గణనలో కచ్చితంగా లెక్కలోకి తీసుకొని ఎవరు ఏంటన్నది తెలియచేస్తారని అన్నారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, మండల పట్టణ ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణ, మంద శివ, వేముల లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం, మరియు మహిళా మూర్తులు సత్తుపల్లి పట్టణ మరియు మండల కార్యకర్తలు నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్వీసీ హాస్పిటల్ లో మహిళ మృతి పై డివై. డి ఎం హెచ్ ఓ విచారణ



సత్తుపల్లి/మే3 (జర్నలిస్ట్ వార్త): ఈనెల ఒకటో తేదీన సత్తుపల్లి లోని ఎస్ వి సి ఆసుపత్రిలో ఓ మహిళ మృతి చెందిన ఘటనపై శనివారం డివై డిఎంహెచ్వో టి సీతారాం విచారణ చేపట్టారు మహిళ ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి మృతి చెందిన తీరుపై ఆపరేషన్ చేసిన సర్జన్, అనస్తియా, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తానని చెప్పారు. ఆసుపత్రులలో సరైన అనుమతులు లేకుండా నడపవద్దని అన్నారు. ఎస్ వి సి ఆసుపత్రికి సర్జరీ చేసే అనుమతి లేదన్నారు. ప్రజలు సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేసిన

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





**ముదిగొండ/మే3(జర్నలిస్ట్ వార్త):** ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క శంఖుస్థాపన లు చేశారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహరీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన

## మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు





**అన్నపురెడ్డిపల్లి/మే3(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి శనివారం అశ్వారావుపేట(నియోజకవర్గం),అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించారు. ముందుగా అబ్బుగూడెం(గ్రామం)లో పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సాయి వివాహం ఇటీవలే జరగగా ఈరోజు వారి వద్దకు వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్రిగూడెం(గ్రామం)లో వీరబోయిన వెంకటేశ్వర్లు నాన్న ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు అనంతరం బుచన్నగూడెం(గ్రామం)లో పలగాని పుల్లయ్య మనవడు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సున్నం నాగమణి,వగ్గెల పూజ, ములకలపల్లి మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు,భారత రాంబాబు,కొత్తూరు వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి,కృష్ణ,మోహన్ రావు,ప్రసాద్, చెన్నారెడ్డి,రాఘవులు,గోపాల్,వెంకటేష్,వేణు, చల్ల రాంబాబు,సుర, యాకుబ్,బాదుషా,భూపతి శ్రీను,తదితరులు ఉన్నారు.

# రైతును మోసం చేస్తే సహించెదేలేదు

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం/మే3(జర్నలిస్ట్ వార్త):** ధాన్యం కొనుగోలు సెంటర్లలో తరుగు పేరుతో రైతును మోసం చేస్తే సహించమని కఠిన చర్యలు ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో జీవనజ్యోతి ప్లేరపి మహిళ సమైక్య వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జిఎస్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు తరుగు లేకుండా లాభం పొందాలని వారు సూచించారు. అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు, గన్నీలు,వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతు కుటుంబాల వివరాలు పంట నష్టం వివరాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంట నష్ట వివరాలను వ్యవసాయ ఉద్యాన శాఖల వివరాలను సక్రమంగా పంపించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే



సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు మహిళా సమైక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కుల గణనకు కేంద్రం ఓకే చెప్పటం కాంగ్రెస్ పార్టీ విజయం

**-యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుగులోతు వంశీనాయక్**

**దామరచర్ల/మే3(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని యువ జన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గుగులోతు వంశీనాయక్( రేవంత్ రెడ్డి)లి అన్నారు. ఈమెరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. దీని ద్వారా సామాజి



రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కుల గణన విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నట్లు దామరచర్ల మండల యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంశీనాయక్ రేవంత్ రెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి/మే3(జర్నలిస్ట్ వార్త)మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఎండీ యూసఫ్, చిర్ర బిక్షపతి, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ రిజర్వాయర్ దేవాదుల మూడో దశ టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించిన

## -మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**ధర్మసాగర్/మే3(జర్నలిస్ట్ వార్త):**దేవన్నపేట లోని దేవాదుల పంపు హౌస్ ను సందర్శించి, త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులతో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ నిర్మాణ పనులను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మసాగర్ నుండి ఘనపూర్ రిజర్వాయర్ కు నిరంతరం రెండు పంపులు రన్నింగ్ అయితేనే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియోజకవర్గాల రైతులకు సాగు నీరు అందించగలమని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పం



తో ప్రభుత్వం ఉందని2ఏళ్లలో దేవాదులను 100శాతం పూర్తి చేసినిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని తెలిపారు తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ విధానమనినీటి పారుదల శాఖకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే 23వేల కోట్ల



నిధులను నీటి పారుదల శాఖకు నిధులు ఇవ్వడం జరిగిందని ఈ ఆర్థిక సంవత్సరంలోనే 5లక్షల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నావా అని తెలిపారుఅందుకు అనుగుణంగానే పనులు పూర్తి చేసే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్, , ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉన్నోడికే ఇందిరమ్మ ఇళ్లు
# పేదోడికి మొండిచేయి




**తల్లాడ/మే3(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథాకానికి చిత్త శుద్ధి లోపించిందని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిర్ణయించిన వారికే స్పెషల్ ఆఫీసర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వత్తాసు పలుకుతున్నారని పూరి గుడిసెలలో నివసించే అసలైన నిరుపేదలను గుర్తించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఖమ్మం జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శివన్ మహారాజ్ ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాదు ఇది ప్రజాపాలన కాదని ఖమ్మం జిల్లా కమ్మ రెడ్డి కబంధ హస్తాల్లో చిక్కుకుని బీసీ, ఎస్సీ, ఎస్టీల ప్రజలు విద్య, వైద్యం, భూమి,ఇల్లు ఉపాధి లేక కడు పేదరికంలో బతుకుతున్నారని ఇకనైనా రాజకీయంతో సంబంధం లేకుండా అర్హత కలిగిన బీసీ ఎస్సీ ఎస్టీల నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని తక్షణమే జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల సంబంధిత అధికారులు స్పందించి అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలకు న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది లేదంటే రాబోయే రోజుల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీలంతా ఒక్కటై ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ నాయకత్వంలో రాజ్యాధికారం సాధిస్తామని తొంబై శాతం ఉన్న బీసీ, ఎస్సీ,ఎస్టీల ప్రజలకు ధర్మ సమాజ్ పార్టీ తోనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్

పర్వతగిరి/మే3(జర్నలిస్ట్ వార్త) పర్వతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ఈనెల 5వ తేదీ నుంచి 19వ తేదీ వరకు (వేసవి ఉచిత శిక్షణ శిబిరం) 15 రోజులపాటు నిర్వహించనున్నట్టు పాఠశాల హెచ్ఎం పాక రమేష్ బాబు శనివారం తెలిపారు.ఈ శిక్షణ శిబిరంలో గ్రామ%శీ% లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న బాలబాలికలే కాక, ఇతర ప్రభుత్వ పాఠశాలలకు, హాస్టళ్లకు, వెళ్ళుతూ 5వ తరగతి పూర్తిచేసుకుని 6వ తరగతి ,9వ తరగతి పూర్తి చేసుకుని10వ తరగతి వరకు చదువుకుంటున్న, విద్యార్థిని, విద్యార్థులు బాల బాలికలు, ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందడానికి, అర్హులు. ఈ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు, ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు ఆట, పాటలు,యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, సంగీతం, నృత్యం,చిత్రలేఖనం,జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.. తదనంతరం బాల, బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం స్నాక్స్ (అల్పాహారం)కూడా ఇవ్వబడతాయి. విద్యార్థిని విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో, ఎంపిక చేసుకుని శిక్షణ తరగతులకు ,హాజరు కావలసిఉంటుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ వేసవి ఉచిత శిక్షణ తరగతులను, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ శిబిరానికి హాజరయ్యే విద్యార్థులు ఈనెల 4వ తారీఖు లోపు దరఖాస్తులను పూర్తి చేసి పాఠశాలలు అందించాలని తెలిపారు.

## చౌటపల్లి సొసైటీలో
# అవకతవకలు




**పర్వతగిరి/మే3(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం చౌటపల్లి సొసైటీలో అవకతవకలు జరిగాయని గత ఆరు నెలల క్రితం డైరెక్టర్లు చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. బిల్డింగ్ కన్స్ట్రక్షన్, ఫర్నిచర్ కొనుగోలు, సొసైటీలో ఆర్థిక లావాదేవీల లో భారీగా అవకతవకలు జరిగాయని అప్పట్లో డైరెక్టర్లంతా డిసిఒ కు ఫిర్యాదు చేశారు. అట్టి అవకతవకల పై ఏప్రిల్ 22న ఎంక్వైరీ ఆఫీసర్లు ఎంక్వయిరీ నిర్వహించి రూ. 8 లక్షల44 వేల 866 రూపాయలు రికవరీ చేయుటకు ఎంక్వయిరీ రిపోర్టులో తెలిపారు. చైర్మన్ తో సహా వైస్ చైర్మన్, సొసైటీ పాలకవర్గం, సొసైటీ సెక్రెటరీ దీనికి బాధ్యులని అందులో తెలిపారు. గత పది రోజుల క్రితం ఎంక్వయిరీ నిర్వహించగా... ఈ విషయం ఆలస్యంగా బయట పడింది. దీంతో ఇందులో ఆంతర్యం ఏముందని స్థానికులు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికీ అవకతవకలకు పాల్పడిన వారందరి నుంచి సంబంధిత ఆఫీసర్లు డబ్బులను రికవరీ చేయాలని సొసైటీ రైతులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







**భూపాలపల్లి/మే3(జర్నలిస్ట్ వార్త):**నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలల్లో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి సూచించారు.4వ తేది మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులనుఅనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దనితెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ముందుగానే నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో) తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా నీట్ యుజి పరీక్ష

**రాష్ట్రంలో 190 కేంద్రాలలో పరీక్ష నిర్వహణ**
**మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు**
**ఉ.11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి**
**విద్యార్థులు డ్రెస్ కోడ్ పాటించాలి**
**బూట్లు వేసుకుని రావద్దు౫౦%చెప్పులతోనే రావాలి**
**గతేడాది అనుభవాల దృష్ట్యా ఈసారి పక్కా ప్రణాళిక**



హైదరాబాద్ మే3(జర్నలిస్ట్ వార్త):
వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆదివారం(మే 4) దేశవ్యాప్తంగా నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యుజి (నీట్ యుజి 2025) నీట్ పరీక్ష జరగనున్నది. ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22.7 లక్షల మంది హాజరుకానుండగా, రాష్ట్రం నుంచి నుంచి 72,507 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 500 నగరాలు, పట్టణాల్లో 5,453 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో నీట్ యుజి ప్రవేశ పరీక్ష నిర్వహణకు 190 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరీక్షకు సంబంధించి హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 62 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, వీటిలో 26 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.
ఇంగ్లీష్, హిందీతో పాటు 11 ప్రాంతీయ భాషల్లో పెన్ అండ్ పేపర్ పద్ధతిలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల లోపు పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారు. నీట్ పరీక్షా కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల బయో మెట్రిక్ హాజరు తీసుకోవడానికి, సరిపడా బయో మెట్రిక్ మిషన్లను సమకూర్చారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో ఒక సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా, ఒక పోలీస్ అధికారిని ప్రత్యేకంగా నియమిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను, మౌలిక సదుపాయాలైన తాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా కలెక్టర్ల సమన్వయంతో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. నీట్ యుజి పరీక్ష నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది.

**ఈ ఏడాది 180 ప్రశ్నలు**

నీట్ పరీక్షలో 180 ప్రశ్నలు ఉంటాయి. అన్ని మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయిస్తారు. నెగెటివ్ మార్కులు ఉంటాయి. 180 ప్రశ్నలలో 45 ప్రశ్నలు ఫిజిక్స్ సబ్జెక్టు నుంచి, 45 ప్రశ్నలు కెమిస్ట్రీ నుంచి, బాటనీ(బయాలజీ, జువాలజీ సబ్జెక్టులు) నుంచి 90 ప్రశ్నలు ఇస్తారు. ఒక తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గుతుంది. నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి.. కచ్చితంగా తెలిసిన సమాధానాలే రాయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**పెన్ను పరీక్షా కేంద్రంలోనే ఇస్తారు**

నీట్ యుజి పరీక్షకు పలు నిబంధనలు, ఆంక్షలను ఎన్‌టిఎ ఇప్పటికే ప్రకటించింది. అడ్మిట్ కార్డుతో పాటు పాస్ పోర్టు సైజు ఫొటో, ఆధార్, ఓటరు గుర్తింపు, పాన్ కార్డు వంటి ఏదైనా గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. నీట్ పరీక్ష రాసేందుకు అవసరమైన పెన్నును కేంద్రంలోనే ఇస్తారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుంచి బయటకు వెళ్లనీయరు. ఉంగరాలు, బ్రాస్‌లెట్లు, చెవి పోగులు, ముక్కు పుడకలు, గొలుసులు, నెక్లెస్‌లు, హెయిర్ పిన్, హెయిర్ బ్యాండ్, తాయత్తులు, పర్సులు, హ్యాండ్ బ్యాగులు, బూట్లు, పొడవు చేతుల చొక్కాలు, చేతి గడియారాలు, పెన్ను, పెన్సిల్, రబ్బరు, కాగితాలు, మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్ ఫోన్లు, హెల్త్ బ్యాండ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని ఎన్‌టిఎ స్పష్టం చేసింది.

**డ్రెస్ కోడ్ నిబంధనలివే**

నీట్ పరీక్ష రాసే విద్యార్థులు లేత రంగు దుస్తులు మాత్రమే ధరించాలి. అబ్బాయిలైనా , అమ్మాయిలైనా పొడుగు చేతులుండే డ్రెస్లు వేసుకోవద్దు. అభ్యర్థులు బూట్లు వేసుకుని వస్తే పరీక్ష హాలులోకి అనుమతించరు. స్లిప్పరు, తక్కువ హీల్ ఉండే సాండిల్స్ మాత్రమే వేసుకుని రావాలి. వ్యాలెట్, పౌచ్, గాగుల్స్, టోపీలు, హ్యాండ్ బ్యాగులు వంటివి తీసుకురావొద్దని ఎన్‌టిఎ తెలిపింది.

**నకిలీ ప్రచారం చేస్తే చర్యలు: ఎన్‌టిఎ హెచ్చరిక**

దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యుజి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) ఏర్పాట్లు చేసింది. గతేడాది నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, అవకతవకల ఆరోపణలతో తీవ్ర దుమారం నెలకొన్న నేపథ్యంలో ఈసారి పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. ఈసారి నీట్ యుజి నకిలీ ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. నీట్‌కు సంబంధించి ఏదైనా అనుమానాస్పద, తప్పుదారి పట్టించే కంటెంట్‌ను గుర్తిస్తే వెంటనే విద్యార్థులు, తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేలా ఓ కొత్త ప్లాట్‌ఫాంను రూపొందించారు. ఈ పరీక్షకు సంబంధించి విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఎ సూచించింది. నీట్ యుజి పరీక్ష పేపర్ యాక్సెస్‌ని క్లెయిమ్ చేసేలా అనధికార వెబ్‌సైట్‌లు/సోషల్ మీడియా ఖాతాలుబీ పరీక్ష కంటెంట్ యాక్సెస్‌కు సంబంధించి క్లెయిమ్ చేసే వ్యక్తులుబీ ఎన్‌టిఎ లేదా ప్రభుత్వ అధికారులమని చెప్పే వారికి సంబంధించి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను ఈ పోర్టల్ %ట్రిజూం://అవవ్-ఎశ్రీఖఅఎ.ఎవతీఖ్రశ్రీఅఅఎఖు.ఎశ్రీశీబఖుజూజూ.ఖ ఓబతీవ.ఎశీఎ%/ ద్వారా నివేదించవచ్చని సూచించింది. ఈ ఫారమ్ చాలా సరళంగా ఉంటుందని, యూజర్లు తామేం గమనించారో, ఎక్కడ, ఎప్పుడు జరిగిందో తెలిపేందుకు వీలుగా సంబంధిత ఫైల్‌ను సైతం అప్‌లోడ్ చేసే వీలుందని తెలిపింది. అనుమానాస్పద క్లెయిమ్‌లపై రిపోర్టు చేసేందుకు ఈ పోర్టల్ మే 4న సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఎటిఎ పేర్కొంది.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పరిశీలనకు కృత్రిమ మేధ

### మంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్ మే3(జర్నలిస్ట్ వార్త):
ఇందిరమ్మ ఇళ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు సక్సె కావాలంటే యువ ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం హౌసింగ్ కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ కింద నియామకమైన 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ( న్యాక్) లో ఆరు రోజుల పాటు శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న 350 మంది యువ అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన 350 మంది ఇంజనీర్లలో 45 శాతం మహిళలే ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మెరిట్ పద్ధతిలోనే వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. గృహనిర్మాణ శాఖకు మంచిపేరు తీసుకురావాలని ఇంజనీర్లకు మంత్రి సూచించారు.లబ్ధిదారుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర పార్టీల వారు ఉన్నా అర్హులకే ఇళ్లు కేటాయించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే సాధ్యమన్నారు.
ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని మంత్రి పొంగులేటి సూచించారు. 600 చదరపు మీటర్లలోపే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని, ఎక్కువ విస్తీర్ణంలో ఇళ్లు కడితే తర్వాత రావాల్సిన బిల్లులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో లబ్ధిదారులకు అందాల్సిన నిధులు విడుదల అవుతాయని పొంగులేటి తెలిపారు. గ్రౌండ్ లెవల్‌లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల నిధులు విడుదల చేస్తామని ఆయన తెలిపారు డబ్బులు విడుదల అయ్యాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.
పేదోడి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఈ ఏడాది రూ.22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పేదలకు ఇంత పెద్ద ఎత్తున రూ. 5 లక్షలతో సంవత్సరానికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మరికొద్ది రోజుల్లోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పైలెట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

# మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

మే3(జర్నలిస్ట్ వార్త): భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపాయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా



జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

## ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు -ఎపి అభివృద్దిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం

అమరావత్, మే3(జర్నలిస్ట్ వార్త): ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని



చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ–గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ– సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

# రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు



**మంత్రి నాదెండ్ల విమర్శలు**

**గతీ ప్రభుత్వంపై మంత్రి నాదెండ్ల విమర్శలు**

**వైసీపీ సర్కారు పెట్టిన బకాయిలు తాము చెల్లించామని వెల్లడి**

**ధాన్యం కొనుగోలు తర్వాత 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని స్పష్టీకరణ**

**అమరావతి**మే3(జర్నలిస్ట్ వార్త): ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశు ద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తమ ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని చెల్లించిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రైతుల సంక్షేమానికి, వారికి సకాలంలో చెల్లింపులు జరపడానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఇందుకు గాను రూ.8,277.59 కోట్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, దీనికి సంబంధించిన రూ. 2,722.81 కోట్లను కూడా 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ఆయన వివరించారు. రైతుల కష్టానికి తక్షణమే ప్రతిఫలం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సత్వర చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు అన్ని విధాలా మద్దతుగా నిలవడం, వారి ఉన్నతికి కృషి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, అన్నదాతలకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు పలు గ్రాఫ్ లను కూడా మంత్రి నాదెండ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# అధికారిపై చేయిచేసుకున్న కార్పోరేటర్‌పై కేసు

హైదరాబాద్, మే3(జర్నలిస్ట్ వార్త): అధికారిపై చేయిచేసుకున్నందుకు గాను భాజపాకి చెందిన కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిపై రాకేశ్ జైస్వాల్ దాడి చేయడంతో.. ఆయనపై కేసు నమోదు చేసినట్లు– పోలీసులు వెల్లడించారు. ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ స్పందించారు. అధికారులపై దాడులు చేస్తే సహించబోమన్నారు. అధికారులను పిలిచి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు– అబిడ్స్ పోలీసులు కమిషనర్‌కు వివరించారు.

# రేషన్‌కార్డుదారులకు కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు

**అమరావతి** మే3(జర్నలిస్ట్ వార్త): ) ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ



దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు– రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు– తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# బైసారన్‌లో ఎన్ఐఎ దళాల సంచారం

## పహల్గాం ఉగ్రదాడిపై దర్యాప్తు ముమ్మరం

అనంత్‌నాగ్: జాతీయ దర్యాప్తు సంస్థ ( ఎన్ఐఎ) దళాలు శనివారం ప్రత్యేక వాహనాలలో పహల్గాం సమీపంలోని బైసారన్ మైదాన ప్రాంతాలకు తరలివెళ్లాయి. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి వీరిదండు కదిలింది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడుల తరువాత ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం అయింది. ఈ దశలో దర్యాప్తు లో భాగంగానే ఇప్పుడు ఈ



శకటాల దండు సాగింది. దాడి ఏ కోణంలో జరిగింది? ఉగ్రవాదులు ఎక్కడి నుంచి తరలివచ్చారు.మధ్యలో ఎటువంటి ఆధారాలు ఏమైనా మిగిల్చారా? అనే కోణంలో ఇప్పుడు దర్యాప్తు సాగుతోంది. 2023 రాజౌరి ఉగ్రదాడులతో సంబంధం ఉండి పట్టుబడి ఇప్పుడు జమ్మూ జైలులో ఉన్న ఇద్దరు ఉగ్రవాదుల పాత్రను కూడా ఇప్పుడు ఆరాతీస్తున్నారు. జైలులోనే వారిని ఇంటరాగేట్ చేస్తున్నారు. 2023 ఎప్రిల్ నుంచి ఉగ్రవాదులు ముస్తాఖ్, నిసార్‌లను జైలులో ఉంచారు. ఇప్పటి ఉగ్రవాద దాడికి వీరు అత్యంత వ్యూహాత్మకంగా జైలు నుంచే సహకరించారని, వీరికి పహల్గాం ఇతర ప్రాంతాల స్థానికులు సహకరించారని ప్రాథమికంగా తెలిసింది. దీనితో ఈ ఇద్దరిని క్షుణ్ణంగా ప్రశ్నించడం ద్వారా మరిన్ని నిజాలు రాబట్టుకోవాలని నియా నిర్ణయించింది.

# ఆఖరి బంతికి ఆర్‌సీబీ విజయం

## విరాట్, బెథెల్, షెఫర్డ్ హాఫ్‌సెంచరీలు

### ఆయుష్ మాత్రే సెంచరీ మిస్ - షెఫర్డ్ : (14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 53 నాటౌట్)




షెఫర్డ్ : (14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 53 నాటౌట్)

బెంగళూరు: ఐపీఎల్‌లో అత్యధిక అభిమానగణం కలిగిన చెన్నై సూపర్ కింగ్స్–రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ ఉత్రూతలూగించింది. ముఖ్యంగా ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించాక చెన్నై అదిరే ఆటతో ఆకట్టుకున్నా.. ఆఖరి బంతికి ఓడాల్సి వచ్చింది. పేసర్ యష్ దయాళ్ ఈ ఓవర్‌ను కట్టుదిట్టంగా వేయడంతో ఆర్‌సీబీ కేవలం 2 పరుగుల తేడాతో గట్టెక్కింది. అలాగే 16 పాయింట్లతో తిరిగి టాప్‌లోకి చేరి ప్లేఆఫ్స్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 213 పరుగులు చేసింది. విరాట్ (33 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 62), బెథెల్ (33 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 55), షెఫర్డ్ (14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 53 నాటౌట్) చెలరేగారు. పథిరనకు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లకు 211 పరుగులు చేసి ఓడింది. ఆయుష్ మాత్రే (48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 94), జడేజా (45 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 నాటౌట్) ఆకట్టుకున్నారు. ఎన్‌గిడికి మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా షెఫర్డ్ నిలిచాడు.

%ఆయుష్ అదిరేలా..: భారీ ఛేదనలో చెన్నై ఇన్నింగ్స్ సజావుగానే ఆరంభమైంది. ఓపెనర్ ఆయుష్ మాత్రే అద్భుత ఆటతీరుతో కదం తొక్కాడు. అతడికి జడేజా మధ్య ఓవర్లలో సహకారం అందించాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 114 పరుగులందించారు. అటు ఆర్‌సీబీ ఫీల్డర్లు నాలుగు క్యాచ్‌లను వదిలేసినా.. చివరి ఓవర్‌లో చెన్నైకి నిరాశ తప్పలేదు. మరో ఓపెనర్ రషీద్ (14) విఫలమైనా.. మాత్రే మాత్రం జోరును ఆపలేదు. భువీ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో 4,4,4,6,4,4తో 26 పరుగులు సాధించాడు. అయితే వరుస ఓవర్లలో రషీద్, కర్రాన్ (5) వికెట్లను కోల్పోవడంతో పవర్‌ప్లేలో 58/2 స్కోరుతో నిలిచింది. ఆ తర్వాత కూడా లయ దెబ్బతినకుండా మాత్రే–జడేజా ఆర్‌సీబీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. 25 బంతుల్లో తొలి హాఫ్ సెంచరీ సాధించిన మాత్రే పదో ఓవర్‌లో 6,6,4తో స్కోరును వంద దాటించాడు. 16వ ఓవర్‌లో మాత్రే, జడేజా క్యాచ్‌లను వదిలేశారు. అయితే మాత్రే 94 పరుగుల వద్ద సిక్సర్‌కు వెళ్లి క్రునాల్ క్యాచ్‌తో వెనుదిరగ్గా, బ్రెవిస్ (0) ఎల్బీ అయ్యాడు. అయితే రీప్లేలో బంతి లెగ్ స్టంప్‌ను మిస్ అవుతున్నట్టు తేలింది. ఈ ఇద్దరినీ ఎన్‌గిడి అవుట్ చేశాడు. ఇక ఆరు బంతుల్లో 15 పరుగులు కావాల్సిన వేళ హైడ్రామా నెలకొంది. పేసర్ యష్ మూడో బంతికి ధోనీ (12)ని అవుట్ చేయగా దూబె (8 నాటౌట్) సిక్సర్‌తో ఉత్కంఠ పెరిగింది. ఆఖరి బంతికి ఫోర్ రావాల్సి ఉండగా ఒక్క పరుగే తీసిన చెన్నై ఓడక తప్పలేదు.

ఓపెనర్ల జోరు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు ఓపెనర్లు విరాట్, బెథెల్ అదిరే ఆరంభాన్ని అందించారు. ఇద్దరూ మైదానం నలువైపులా బౌండరీలు బాదేయడంతో స్కోరు దూసుకెళ్లింది. అయితే వీరున్నంత సేపే జోరు కనిపించగా.. ఆ తర్వాత చెన్నై బౌలర్ల కట్టడితో నెమ్మదించింది. కానీ స్వల్ప స్కోరుకు పరిమితం కావాల్సిన ఆర్‌సీబీని చివర్లో షెఫర్డ్ ఆదుకున్నాడు. తొలి ఓవర్‌లోనే బెథెల్ హ్యాట్రిక్ ఫోర్లతో ధాటిని కనబర్చగా.. పేసర్ ఖలీల్ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. అయితే నాలుగో ఓవర్‌లో బెథెల్ క్యాచ్‌ను జడేజా, పథిరన సమయన్వయ లోపంతో వదిలేశారు. అటు విరాట్ ఆరో ఓవర్‌లో 6,4తో పవర్‌ప్లేలో జట్టు 71 పరుగులతో నిలిచింది. ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి పేసర్ పథిరన షాక్ ఇచ్చాడు. పదో ఓవర్‌లో బ్రెవిస్ డైవింగ్ క్యాచ్‌తో బెథెల్ వెనుదిరిగాడు. తర్వాతి ఓవర్‌లో విరాట్ 6,4,4తో 29 బంతుల్లో వరుసగా నాలుగో హాఫ్ సెంచరీని అందుకున్నాడు. కానీ ఆ వెంటనే కర్రాన్‌కు చిక్కాడు. అయితే దేవ్‌దత్ (17), రజత్ (11), జితేశ్ (7) ఆకట్టుకోలేదు.


ఆయుష్ మాత్రే (48 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 94),



## ఇంగ్లండ్ పర్యటనకు షమీ కష్టమే

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ షమీ పేలవ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో షమీ తీవ్రంగా నిరాశపర్చాడన్నాడు. షమీ వైఫల్యం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని అతని స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ దారుణంగా విఫలమయ్యాడు. 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 48 పరుగులు ఇచ్చాడు. దాంతో అతనికి మరో ఓవర్ ఇచ్చేందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. రూ. 10 కోట్ల భారీ ధర పెట్టి షమీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది.ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో షమీ 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న తొలి భారత పేసర్‌గా చెత్త రికార్డ్‌ను మూటగట్టుకున్నాడు. మహమ్మద్ షమీ ప్రదర్శనపై ఓ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. అతను ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు.'మహమ్మద్ షమీ ఐపీఎల్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీ లేకపోవడంతో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఆ సిరీస్‌లో షమీ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అంతా అనుకున్నారు. కానీ ప్రస్తుతం షమీ ఫామ్ చూస్తుంటే ఆందోళనగా ఉంది. షమీ బౌలింగ్‌లో పేస్ తగ్గింది. సరైన లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం లేదు. షమీ ప్రధాన బలమే పేస్. లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్. కానీ అతని బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఒకే ప్రదేశంలో బంతులు వేయలేకపోతున్నాడు.ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ షమీ ఇలాంటి బౌలింగ్‌తో ఎలా రాణిస్తాడు? గాయం తర్వాత షమీ ఇలా బౌలింగ్ చేయడం తీవ్ర నిరాశకు గురి చేసింది. గాయం నుంచి కోలుకొని గతేడాదిగా ఆడుతున్నా.. అతను ఇంకా రిథమ్ అందుకోలేదు.



## ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?

మ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్–పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్– పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్– పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు.

## డ్రగ్స్ కేసులో పట్టుబడిన రబాడ!

### అందుకే ఐపీఎల్‌కు దూరం



న్యూఢిల్లీ: డ్రగ్స్ వాడినట్టు తేలడంతో దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ సుమారు నెలరోజులపాటు ఐపీఎల్‌కు దూరమయ్యాడు. గుజరాత్ తరఫున రెండు మ్యాచ్‌లు ఆడిన రబాడ.. గత నెల మూడున హఠాత్తుగా స్వదేశం వెళ్లిపోయాడు. అయితే, వ్యక్తిగత కారణాలతో రబాడ లీగ్‌ను వీడినట్టు గుజరాత్ ఫ్రాంచైజీ తెలిపింది. కానీ, రిక్రియేషనల్ డ్రగ్స్ (మాదక ద్రవ్యాలు లాంటివి) వాడినట్టు పరీక్షల్లో తేలడంతో అతడిపై తాత్కాలికంగా వేటుపడింది. ఈ విషయాన్ని రబాడ స్వయంగా ఓ ప్రకటనలో తెలిపాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్ సమయంలో అతడు డోపింగ్ నిబంధనలను అతిక్రమించినట్టు సమాచారం. సామర్థ్యాన్ని పెంచే డ్రగ్ కాకపోవడంతో.. గతంలో కొన్ని కేసుల్లో విధించిన శిక్షల ప్రకారం అతడిపై విధించిన సస్పెన్షన్ ముగిసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రబాడ ఐపీఎల్‌కు తిరిగి వచ్చాడు. మంగళవారం ముంబైతో జరిగే మ్యాచ్‌లో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది.




## నిషిక పతక మోత

జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిపలో హైదరాబాద్ యువ జిమ్నాస్ట్ నిషిక అగర్వాల్ ఒకే రోజు మూడు పతకాలు కైవసం చేసుకొని సంచలనం సృష్టించింది. శనివారం పుణెలోని శివఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ పోటీల్లో తొలుత నిషిక వాల్టింగ్ టేబుల్ విభాగంలో (12.883) స్వర్ణం సాధించింది. ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో నిషిక 11.433 స్కోరుతో రెండో స్వర్ణం సొంతం చేసుకుంది. బ్యాలెన్సింగ్ బీమ్ విభాగంలో నిషిక 10.967 స్కోరుతో రజతంతో మెరిసింది. శుక్రవారం జరిగిన ఆల్‌రౌండ్ విభాగంలో నిషిక స్వర్ణం సాధించడం తెలిసిందే. మొత్తంగా ఈ పోటీల్లో నిషికకు ఇది నాలుగో పతకం.

# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్



ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు. ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ది సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



# చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్

ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్దర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.
సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

# చిరు సరసన నయనతార?



చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# సిద్దు జొన్నలగడ్డ.. బ్రేక్‌తో కొత్త ప్లాన్!



టాలీవుడ్‌లో 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలతో స్టార్ హీరోగా ఎదిగిన సిద్ధు జొన్నలగడ్డ ఇటీవల 'జాక్' సినిమాతో షాక్ తిన్నాడు. ఈ యాక్షన్ కామెడీ సినిమా సమ్మర్ లో మంచి స్లాట్ లో రిలీజ్ అయ్యింది. అయినప్పటికీ తొలి రోజు నుంచే డిజాస్టర్‌గా నిలిచింది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం ఆడియన్స్‌ను ఆకర్షించలేకపోయింది. అలాగే సిద్దు క్రియేటివ్ ఇన్వాల్వ్‌మెంట్, అతని భారీ రెమ్యునరేషన్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారాయి. ఇక నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ కూడా ఆర్థికంగా ఈ సినిమాతో గట్టిగానే నష్టపోయాడు. అయితే 'జాక్' ఫెయిల్యూర్‌తో సిద్దు జొన్నలగడ్డ ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. 'టిల్లు' ఫ్రాంచైజీ విజయాల తర్వాత, ఈ సినిమా అతని ఇమేజ్‌ను దెబ్బతీసింది. సినిమా కథ, ఎక్స్‌క్యూషన్‌లో లోపాలు, సిద్దు టిల్లు క్యారెక్టర్‌ను రిపీట్ చేసినట్లు ఫీలవడం వంటి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, సిద్దు తన నెక్స్ట్ స్టెప్స్‌పై జాగ్రత్తగా ఆలోచిస్తున్నాడు. తన కొత్త సినిమా 'తెలుసు కదా' షూటింగ్ పూర్తి చేసిన తర్వాత లాంగ్ బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించాడు. 'తెలుసు కదా' సినిమా ఈ ఏడాది రిలీజ్ కానుంది. నీరజ కోన డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటి వరకు పెద్దగా హైప్ అయితే లేదు. ఇక రిలీజ్ సమయానికి ప్రమోషన్ కంటెంట్ పైనే ఆధారపడి ఉంటుంది. ఈ సినిమా తర్వాత సిద్దు 'టిల్లు క్యూబ్', 'బాడస్' సినిమాలపై దృష్టి పెడతాడు. కానీ, ఈ సినిమాల స్క్రిప్ట్‌లపై మరింత టైమ్ తీసుకుని, జాగ్రత్తగా పనిచేయాలని ప్లాన్ చేస్తున్నాడు. 'జాక్' వివాదాలు, నష్టాల తర్వాత సిద్దు జొన్నలగడ్డ తన కెరీర్‌ను రీబిల్డ్ చేసుకోవాలని చూస్తున్నాడు. 'టిల్లు' ఫ్రాంచైజీలో అతని కామెడీ టైమింగ్, స్వాగ్ అభిమానులను ఆకర్షించాయి. కానీ, 'జాక్'లో ఆ మ్యాజిక్ మిస్ అయింది. ఈ సినిమాలో సిద్దు రా ఏజెంట్ రోల్‌లో కనిపించాడు, కానీ కామెడీ, సీరియస్‌నెస్ మధ్య బ్యాలెన్స్ కుదరలేదని విమర్శలు వచ్చాయి. ఈ అనుభవంతో సిద్దు తన స్క్రిప్ట్ సెలక్షన్‌పై మరింత ఫోకస్ చేస్తున్నాడు.

# బాక్సాఫీస్ వద్ద 'హిట్ 3' జోరు..




నాచురల్ స్టార్ నాని, శ్రీనిధి శెట్టి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం హిట్ 3. క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా నిన్న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదలై సూపర్ హిట్ తెచ్చుకుంది. దీంతో బాక్సీఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ రాబడతోంది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ఏకంగా 43 కోట్ల రూపాయల గ్రాస్ వసూల్ చేసింది. ఈ మేరకు మేకర్స్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని కెరీర్ లోనే తొలి రోజు భారీ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా హిట్ 3 నిలిచింది. మరో రెండు మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ. 100 కోట్ల క్లబ్ లో చేరనుంది. ఇప్పటికే నాని నటించిన దసరా మూవీ రూ.100 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిన సంగతి తెలిసిందే.